లాక్కెళ్లిపోయాడు.

శ్రీకర్ భయంతో షాక్‌లో ఉండిపోయాడు. అతనికేం అర్థం కావడం లేదు. స్టూడెంట్స్ అంతా వింతగా చూస్తున్నారు.

డీన్ రూమ్‌లోకి ఎంటర్ అవుతూనే.. సభాపతి చెప్పడం మొదలుపెట్టాడు. అతనికి దాదాపు యాభై ఐదేళ్లు ఉంటాయి. పరిగెత్తుకుంటూ రావడం వల్ల ఆయాసంతో రొప్పుతున్నాడు. కోపంతో అతని కళ్లు ఎర్రగా ఉన్నాయి.

''సర్! వీడు ఎగ్జామ్‌లో మాల్ ప్రాక్టీస్ చేస్తూ నాకు దొరికిపోయాడు. ఇదిగో సర్ ఎవిడెన్స్!'' అంటూ శ్రీకర్ చేతిని, అతని సెల్‌ఫోన్‌లో తీసిన ఫొటోనూ ప్రిన్సిపాల్‌కు చూపించాడు సభాపతి.

అప్పుడు గానీ తేరుకోలేదు శ్రీకర్. పొద్దున ఇంకా చదవాల్సిన చాప్టర్ మర్చిపోకూడదని, చేతి మీద రాసుకోవడం గుర్తొచ్చింది.

ఆ రోజు స్నానం చేయకపోవడం వల్ల అది చెరిగిపోకుండా అలాగే ఉంది. అదే విషయం ప్రిన్సిపాల్‌కు చెప్పాడు శ్రీకర్.

డీన్‌కు విషయం అర్థమైంది. శ్రీకర్ మెరిట్ స్టూడెంట్ అని తెలుసు. అతనికి సభాపతి సంగతి కూడా తెలుసు. ఈ విషయాన్ని వదిలిపెట్టడు.

''సరే! మీరు వెళ్లండి. మ్యాటర్ డిసిప్లినరీ కమిటీకి రిఫర్ చేద్దాం!'' అంటూ ఇద్దరినీ పంపేశాడు.

ఏడుస్తూ రూమ్‌కు వచ్చేశాడు శ్రీకర్. విషయం తెలిసి శంకర్రావు దొరికిన బస్సు పట్టుకుని వచ్చాడు. శ్రీకర్‌ను తీసుకుని డీన్ దగ్గరికి వెళ్లాడు.

అంతా విన్న డీన్..

''చూడండి! ఆయన పట్టుకోవడం తప్పుకాదు కానీ, అంత క్రూరంగా ఉండనవసరం లేదు. మీ అబ్బాయి గురించి మాకు తెలుసు. కానీ, ఓ ప్రొఫెసర్ రిటెన్‌గా ఎవిడెన్స్‌తో సహా కంప్లయింట్ ఇచ్చాక.. మేమేం చెయ్యలేం! ఆ చేతిమీద రాసుకున్నది ఆన్సర్స్ కావని మాకూ తెలుసు. కానీ ఈరోజు సబ్జెక్టుకు సంబంధించినదే కదా! రూల్స్ ప్రకారం అది మాల్‌ప్రాక్టీస్ కిందకే వస్తుంది. డిసిప్లినరీ కమిటీ కూడా అంతకంటే ఏమీ చెప్పకపోవచ్చు. ఏది ఏమైనా.. నేను చెయ్యగలిగిందల్లా, అదేమీ లేకుండా ఈరోజు మీవాడు ఆబ్సెంట్ అయినట్టు చూపించగలను. దానికి ఆయన కూడా ఒప్పుకొన్నాడు. సప్లీ రాసుకోమనండి. ప్లేస్‌మెంట్ మిస్ అవుతుంది. మీవాడు చాలా బ్రైట్. ఆఫ్ క్యాంపస్‌లో కూడా జాబ్ కొట్టగలడు. ఆలోచించుకోండి'' అంటూ బెల్ కొట్టాడు.. 'ఇంక వెళ్లండి!' అన్నట్టు. చేసేదేంలేక ఇద్దరూ బైటకొచ్చేశారు.




'నమస్తే తెలంగాణ, ముల్కనూరు ప్రజాగ్రంథాలయం' సంయుక్తంగా నిర్వహించిన 'కథల పోటీ-2022'లో విశిష్ట బహుమతి పొందిన కథ.

* * *

ఉదయం పదిగంటలు కావస్తున్నది. నగరంలో వీఐపీ మూమెంట్ ఉండటంతో పోలీస్ స్టేషన్ హడావుడిగా ఉంది. ఠీవిగా కూర్చున్న ఎస్సైకి పాతికేళ్లు ఉండొచ్చు. నరక్కుండా వదిలేసిన సరుగుడు చెట్టులా దృఢంగా, ఎత్తుగా ఉన్నాడు. శరీరదారుఢ్య పరీక్షలో ఒకసారి పూర్తి చెయ్యాల్సిన టార్గెట్‌ను పదిసార్లు పూర్తి చేసి మరీ డిపార్టుమెంటులోకి వచ్చిన వాడిలా ఉన్నాడు. అతను బిజీగా అందరికీ పనులు పురమాయిస్తూ, ఆగకుండా మోగుతున్న ఫోన్లు అటెండ్ చేస్తున్నాడు. అతని ఎదురుగా కూర్చున్న సభాపతి అరగంట వెయిట్ చేసి, ఎదుటి వ్యక్తి ఎంతకీ పట్టించుకోక పోవడంతో అసహనంగా కదిలి, ఫోన్‌లో ఎవరికో మెసేజ్‌లు చేస్తున్నాడు.

తన చెయ్యి పట్టుకున్నాడని సభాపతి మీద కంప్లయింట్ ఇచ్చిందో అమ్మాయి. అయినా సభాపతి ఏమాత్రం భయపడ లేదు. ఎవరినో పట్టుకుని ఎవరికో చెప్పించాడు. ఆయన స్టేషన్‌కు వెళ్లి తన పేరు చెప్పమన్నాడు. అదీ ధీమా!

చివరికి సభాపతి నెమ్మదిగా..

''సర్ అదీ!'' అంటూ ఉండగా.. ఎస్సై ఫోన్ మళ్లీ మోగింది.

''సర్! ఎస్ సర్! ఓకే సర్!'' అంటూ ఫోన్ పెట్టేసి, కంగారుగా..

''రైటర్ గారూ! పీసీ 763 ఎక్కడ? బందోబస్త్ ఏర్పాట్లు చూడ్డానికి ఏసీపీ గారు వస్తున్నారట. అందరూ అలర్ట్‌గా ఉండండి. ఇదిగో ఈయన్ను పక్కకు తీసుకెళ్లి కూర్చోపెట్టు'' అన్నాడు గట్టిగా.

వెంటనే ఓ కానిస్టేబుల్ వచ్చి సభాపతిని పక్కకు తీసుకెళ్లాడు.

ఓ అరగంటలో ఏసీపీ వచ్చాడు. డైరెక్ట్ రిక్రూట్. అకాడమీ ట్రైనింగ్ అయ్యి, ప్రస్తుతం డిస్ట్రిక్ట్ అటాచ్‌మెంట్‌లో ఉన్నాడు. 'తెలివి'కి టెంప్లేట్‌లా ఉన్నాడు.

వస్తూనే చాంబర్‌లోకి వెళ్లి కూర్చుని..

''ఆ ప్రొఫెసర్ గారిని పిలవండి!'' అన్నాడు ఎస్సైతో.

వెంటనే సభాపతి లోపలికెళ్లాడు.

''నమస్తే సర్!'' అన్నాడు సభాపతి.

ఎందుకో అతను చాలా నీరసంగా ఉన్నాడు. దాదాపు ఏడుస్తున్నాడు.

''ఆ! నమస్తే మాస్టారు! రండి కూర్చోండి'' అన్నాడు ఏసీపీ.

ఇతను కొంచెం మర్యాదగా ఉన్నందుకు ఆశ్చర్యపడి..

''థాంక్యూ!'' అంటూ నెమ్మదిగా కూర్చున్నాడు సభాపతి.

''అదే సర్! నిజంగా నాకేం తెలియదు. ఏదో